క్లుప్తంగా

చెక్కు అందజేత



చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన చీనూరి విజయ్‌కి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2.50లక్షల చెక్కును బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, సర్పంచ్ ఉప్పరి లక్ష్మి, వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మేడి వెంకన్న, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, బాల్‌సింగ్, దేవ్‌సింగ్, భద్రయ్య, సారంగం తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



ఖానాపురం : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సూచించారు. ఈ మేరకు మండలంలోని మంగళవారిపేటలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, ఎంపీటీసీ పూల్‌సింగ్, పైండ్ల యాదగిరి, నర్సయ్య, శ్రీశైలం, కేశవులు, లింగయ్య నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు స్థలాలు ఇవ్వాలి



వర్ధన్నపేట : ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని మంగళవారం కలెక్టర్ గోపికి సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మండలంలోని నల్లబెల్లి గ్రామంలో 95/1 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉండగా అది ఆక్రమణకు గురయ్యే ప్రమాదముందని వెంటనే సర్వే చేయించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల నిర్మాణాలకు స్థలాలు పంపిణీ చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

మహిళలకు శిక్షణ

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలిలో పొదుపు సంఘాల మహిళలకు బంజారా మిర్రర్ వర్క్, బ్యాగ్స్ స్టిచింగ్‌పై మంగళవారం శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ బీమగాని సౌజన్య, సర్పంచ్ పూండ్రు జయపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. 90 మంది మహిళలకు 45 రోజుల పాటు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. నాబార్డ్, ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతుండగా సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, శిక్షకులు రమాదేవి, కీర్తన, లక్ష్మి, సీఏలు పద్మ, స్రవంతి, లావణ్య, లత పాల్గొన్నారు.

దుర్గమ్మకు పూజలు



చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారులోని చంద్రు తండాలో మంగళవారం దుర్గమ్మ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తండా వాసులు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు కొండవీటి ప్రదీప్‌కుమార్, కమిటీ పెద్ద ధరావత్ హథీరాం, రమేష్, సేవ, శోభన్, రవి, కిరణ్, బాలు, శ్రీను తదితరులు ఉన్నారు.

'రమాభాయి' జయంతి



వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలలో మంగళవారం సత్యశోధన లైబ్రరీలో దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) మండల కమిటీ ఆధ్వర్యంలో రమాభాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రమాభాయి త్యాగాలు, పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీకృష్ణ, బర్ల నగేష్, తూల్ల హరీష్, తాటికాయల కొమ్మాలు, ముత్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేసులు నమోదు

దామెర : ఓగ్లాపూర్‌లోని ఈరాయి చెరువు సమీపంలో సర్వే నంబర్ 128లోని 30 ఎకరాల భూమిలో సీపీఎం ఆధ్వర్యంలో దామెర, ల్యాదెళ్ల, ముస్త్యాలపల్లి, దమ్మన్నపేట్, ములుగు జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన పలువురు గుడిసెలు వేశారు. ఈ క్రమంలో గుడిసెలు వేసేలా ప్రోత్సహించిన సీపీఎం నాయకులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధిలో ఆదర్శంగా నర్సంపేట

● జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్



దుగ్గొండి: గిర్నిబావిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు

దుగ్గొండి : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక కృషితో నర్సంపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలువనుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో 250మీటర్ల డబుల్ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 40లక్షలు మంజూరు కావడంతో పనులను ఆయన మంగళవారం ప్రారంభించి, మాట్లాడారు. నర్సంపేట నియోజకర్గంలోని అన్నీ తారురోడ్లు రినివల్ చేయడానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. దుగ్గొండి మండలంలోని ప్రతి గ్రామానికి తారురోడ్డు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. కొన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభించారని ఆయన వివరించారు. అధిక మొత్తంలో అభివృద్ధి నిధులు తీసుకువచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, ఆర్‌అండ్‌బీ డీఈ రమాదేవి, ఏఈ సందీప్, వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్‌రెడ్డి, శానబోయిన రాజుకుమార్, సర్పంచ్ కూస సమత, బుసాని రమేష్, శ్రీనివాస్, ఐలయ్య, రఘు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సంగెంలో..

సంగెం : మండల కేంద్రంలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కళావతి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి బాబు, మెట్టుపల్లి మల్లయ్య, కక్కెర్ల శరత్‌బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కార్మిక రంగానికి మొండిచేయి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం

ఖానాపురం : బడ్జెట్‌లో కార్మిక రంగానికి ప్రభుత్వాలు మొండిచేయి చూపాయని, సరైన కేటాయింపులు లేకపోవడం బాధాకరమని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మల్లేషం అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. అనంతరం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్‌టీయూ(న్యూ) మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చిన్నపెల్లి పోశాలు, అధ్యక్షుడిగా కందుల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా రవి, పుల్లయ్య, చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శులుగా చంద్రయ్య, రూప్‌సింగ్, కోశాధికారిగా కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రాంచందర్, యూనియన్ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మతల్లికి బోనాలు



ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో ఎల్లమ్మతల్లి బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాబృందం, డప్పు చప్పుళ్ల నడుమ రేణుకఎల్లమ్మ తల్లి పెద్ద పట్నం వేసి బోనాలు సమర్పించారు. పూజారి అన్వేష్‌శాస్త్రీ వేద మంత్రోచ్చరణల నడుమ సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్, గ్రామస్తులు మాద్రాజు రేణుక వెంకన్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సాంబయ్య, రమేష్, సతీష్, రవి, నాగరాజు, సోమయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కరాటేలో కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ



చెన్నారావుపేట: విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌ఓ జ్యోతి, ఉపాధ్యాయులు



విద్యార్థులను అభినందిస్తున్న రాజేంద్రప్రసాద్‌రెడ్డి

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి మెట్టుపల్లి జ్యోతి తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో విద్యార్థినులను ఆమె అభినందించి మాట్లాడారు. విద్యార్థినులు నందిని, సింధూజ, ప్రశాంతి, స్పందన, అంజలి, చైతన్య, రాజేశ్వరి, వర్షిక, స్రవంతి, పల్లవి, అంజలిలతో పాటు 23 మంది పాల్గొన్నట్లు తెలిపారు. 16మంది గోల్డ్, 4 సిల్వర్, 3బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. పీఈటి కమలమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

అభినందన

నర్సంపేట : పట్టణంలోని అక్షర ద స్కూల్, బిట్స్ స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన కరాటే పోటీల్లో పతకాలు సాధించగా మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టమైన రంగాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ జ్యోతి, వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సంగెం : ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల కోసం నిర్వహిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కుంటపల్లి సీఎస్‌సీ నిర్వాహకులు రౌతు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కుంటపల్లిలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ఆన్‌లైన్ దరఖాస్తులను ఉచితంగా నిర్వహించారు. ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్న వారికి పోస్టల్ ద్వారా కార్డులు ఇంటికి వస్తాయన్నారు. దరఖాస్తుదారు తప్పకుండా తమవెంట రేషన్‌కార్డు, ఆధార్ కార్డు నంబర్లు తీసుకుని రావాలని కోరారు.

కొనసాగుతున్న సమ్మె

నర్సంపేట : వేతనాల పెంపు కోసం రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ(న్యూ) జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లన్న మాట్లాడుతూ.. యాజమాన్యాలు పట్టింపులేకుండా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో మల్లన్న, రమేష్, చంద్రశేఖర్, కుమారస్వామి, బుచ్చిరాములు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతన పెంపుపై హర్షం



పాలాభిషేకం చేస్తున్న కార్మికులు, నాయకులు

నర్సంపేట : మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవేతనం రూ. 1000 నుంచి రూ.3వేలకు పెంచడాన్ని హర్షిస్తూ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (బీఆర్‌టీయూ అనుబంధ కమిటీ) ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్మికుల వేతన పెంపునకు అసెంబ్లీలో మాట్లాడిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఇమ్మడి పద్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

దామెర : బీజేపీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కన్నెబోయిన రాజయ్య యాదవ్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఈనెల 10 నుంచి 25 వరకు తలపెట్టిన స్ట్రీట్ కార్నర్ సమావేశాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలోని కోగిల్వాయిలో మంగళవారం నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజయ్య హాజరై మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం అయ్యేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని చెప్పారు. స్ట్రీట్ కార్నర్ సమావేశాల అసెంబ్లీ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటమి కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రజాసమస్యలను తెలుసుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. తొలుత పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు పార్టీ జెండా ఆవిష్కరించారు. సమావేశంలో కోకన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, జిల్లా నాయకులు గంకిడి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు దండు పద్మ, నవ్య, నాయకులు జగన్, పిట్టల రమేష్, సూర చందర్, చంద్రకిరణ్, దామెరుప్పుల నాగరాజు, రమేష్, ఇమ్మానియేల్, చుక్క మహేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న సోమయ్యగౌడ్

రాయపర్తి : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గుండె రామస్వామి ఇటీవల మృతిచెందాడు. కాగా ఆయన కుమారుడు తొర్రూరు మున్సిపల్ మాజీ కమిషనర్ గుండె బాబును బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెదగాని సోమయ్యగౌడ్ పరామర్శించారు. మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వర్ధకొండ రవిగౌడ్, నాయకులు రంగు రాములు, పల్లె కుమార్, బొచ్చు సురేష్, నడిగడ్డ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ..

మండలంలోని బురహాన్‌పల్లికి చెందిన కన్నాల సూరి మంగళవారం మృతిచెందగా ఆయన మృతదేహం వద్ద జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదుల దేవేందర్, ఎంపీటీసీ బిజ్జాల సంధ్య సోమన్న, తాళ్లపెల్లి రాజు, కప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఏజీఎఫ్' ద్వారా సేవా కార్యక్రమాలు

● ఎమ్మెల్యే అరూరి రమేష్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట : 'అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్' ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఏజీఎఫ్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్యే రమేష్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి కేసీఆర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలు సీఎం కేసీఆర్ జన్మదినం రోజున పూర్తి చేసి విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.లక్ష 116, ద్వితీయ బహుమతిగా రూ.50,116 నగదు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్.రమేష్

నర్సంపేట : బాలికల బంగారు భవిష్యత్ కోసం తపాలా శాఖ ఆధ్వర్యంలో అమృత్ పెక్స్–2023సందర్భంగా గ్రామాల్లోని పోస్టాఫీస్‌లలో సుకన్య సమృద్ధి యోజన మేళాలను ఏర్పాటు చేస్తున్నట్లు నర్సంపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్ తెలిపారు. ఈ మేరకు ఖానాపూర్, కొత్తూరు, మాధన్నపేట, బాంజీపేట గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సందర్శించి పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పోస్టాఫీస్‌లలో సుకన్య ఖాతాలను తెరవాలని సూచించారు. పది సంవత్సరాలలోపు ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పథకంలో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ పథకం వడ్డీ రేట్లను భారీగా పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్, ఖానాపురం, కొత్తూరు, మాధన్నపేట, బాంజీపేట పోస్ట్ మాస్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కనులపండువగా దోపోత్సవం



సన్నూరులో వేంకటేశ్వరస్వామిని అశ్వవాహనంపై ఊరేగిస్తున్న భక్తులు

రాయపర్తి : మండలంలోని సన్నూరు వెంకటేశ్వరపల్లిలో కొలువైన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం దోపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామిని అశ్వవాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు కుందూరు రామకృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఆరుట్ల రంగాచార్యులు, రామకృష్ణ మాచార్యులు, రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందిస్తున్న దొంతి మాధవరెడ్డి

ఖానాపురం : యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎలగందుల రాజును నియమించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాజుకు నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తాఫా, వీరమనేని సాగర్‌రావు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

అంకెల గారడీగా రాష్ట్ర బడ్జెట్



నర్సంపేట: సమావేశంలో మాట్లాడుతున్న చిర్ర సూరి



నల్లబెల్లి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నర్సంపేట : అంకెల గారడీతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు చిర్ర సూరి అన్నారు. ఈ మేరకు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, ప్రజా సంఘాల సమావేశం మంగళవారం నర్సంపేటలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలను విస్మరించి నామమాత్రపు కేటాయింపులు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీకి సరైన కేటాయింపులు లేవన్నారు. నిరుద్యోగ భృతి చెల్లించకపోవడం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు అడ్డూరి రాజు, సారంగం, అశోక్, రాకేష్, వీరారెడ్డి, నర్సింహస్వామి, లింగన్న, రమేష్, మల్లేష్, కొంరన్న, రాజేందర్, జవహర్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వకపోతే పతనం తప్పదు

నల్లబెల్లి : నాలుగు దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వకపోతే కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నర్సంపేట డివిజన్ నాయకుడు కందిక రమేష్ హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటవీ సంరక్షణ చట్టం–2002 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి హక్కుపత్రాలు అందించాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అడవిని, అటవీలోని ఖనిజ సంపదను కట్టపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అటవీ సంరక్షణ చట్టం తీసుకవచ్చి ఆదివాసి ప్రజలను వెల్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆదివాసి ప్రజలు జీవించే హక్కును హరించివేసే ఇలాంటి కుట్రపూరిత చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ రాకేష్ కన్నాకు వినతిపత్రాన్ని అందించారు. ఈ ధర్నాలో కొండెం సారంగం, చిర్ర సూరి, బొట్ల రాకేష్, అడ్డురి రాజు, దారలింగన్న, మల్లేష్, కొంరయ్య పాల్గొన్నారు.

సన్మానం

నర్సంపేట : నర్సంపేటకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను దంత వైద్యుడు ఎం.భరత్‌రెడ్డి మంగళవారం శాలువాతో సత్కరించారు. ఈ మేరకు డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ.. 12సంవత్సరాలుగా ప్రభాకర్ ఉమ్మడి జిల్లాల్లో, నర్సంపేట డివిజన్ పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సమస్యలపై పరిష్కారానికి నిరంతర సేవలు అందిస్తున్నాడన్నారు.

నంది అవార్డు గ్రహీతకు..

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండకు చెందిన వల్లందాస్ చిన్న రంగయ్యకు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నంది అవార్డుకు ఎంపిక చేసింది. నంది అవార్డు అందుకున్న చిన్న రంగయ్యను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్నపాక శ్రీనివాస్, మహ్మద్ సర్వర్, ఆమడగాని రాజుయాదవ్, వల్లందాస్ రంగయ్య, కరిమిళ్ల దుర్గారావు, జుట్టుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com